సాక్షి శ్రీకాకుళం

బుధవారం : 10 : మే : 2023



ఘనంగా స్వేచ్ఛావతి సంబరాలు

ఇచ్ఛాపురంలో స్వేచ్ఛావతి సంబరాలు ఘనంగా జరుగుతున్నాయి. పలువురు ప్రముఖులు అమ్మవారిని దర్శించుకున్నారు. - 8లో



వేసవి విషాదం

వేర్వేరు ఘటనల్లో ఇద్దరు విద్యార్థులు మృతి చెందారు. ఆయా కుటుంబాల్లో విషాదం నెలకొంది. - 8లో

శ్రీకాకుళం జిల్లా ఉష్ణోగ్రతలు

మండలం	గరిష్ఠం	కనిష్ఠం
ఆమదాలవలస	36°	27°
ఇచ్ఛాపురం	37°	26°
పాతపట్నం	37°	26°
శ్రీకాకుళం	36°	25°

న్యూస్‌రీల్

పాలిసెట్‌కు ఏర్పాట్లు పూర్తి

ఎచ్చెర్ల క్యాంపస్: జిల్లాలో ఏపీ పాలిసెట్-2023 ప్రవేశ పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లు పూర్తిచేశారు. బుధవారం జిల్లాలోని 48 కేంద్రాల్లో పరీక్ష నిర్వహించనున్నారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరీక్ష జరగనుంది. గంట ముందు పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తారు. జిల్లా నుంచి 12463 మంది దరఖాస్తు చేసుకున్నారు. శ్రీకాకుళం ప్రాంతంలో జరిగే పరీక్షకు శ్రీకాకుళం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ జి.దామోదర్ రావు, టెక్కలిలో ఆమదాలవలస ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ సమన్వయకర్తలుగా వ్యవహరిస్తున్నారు.

నేడు బహిరంగ వేలం

శ్రీకాకుళం క్రైమ్ : ఎచ్చెర్లలోని ఆర్మ్‌డు రిజర్వ్ పోలీసు విభాగంలో చేపల చెరువు, కొబ్బరి, జీడిమామిడి తోటలను బుధవారం బహిరంగ వేలం వేయనున్నట్లు ఎస్పీ జి.ఆర్.రాధిక ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలకు రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ టి.ఉమామహేశ్వరరావు(6309990841)ను సంప్రదించాలని కోరారు.

సమయపాలన తప్పనిసరి



రికార్డులు పరిశీలిస్తున్న అడిషనల్ డీఎంహెచ్‌ఓ అనూరాధ

జలుమూరు : ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మెడికల్ అధికారులు, ఇతర ఉద్యోగులు సమయపాలన పాటించి మంచిసేవలు అందించాలని జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎస్.అనూరాధ సూచించారు. మంగళవారం జలుమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రికార్డులు పరిశీలించారు. ఆస్పత్రిలో అమలవుతున్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను పరిశీలించారు. అనుమానిత క్షయరోగుల నుంచి సేకరించిన కఫాన్ని బుడితి సీహెచ్‌సీకి తరలించి పరీక్షలు జరపాలన్నారు. ఎప్పటికప్పుడు కుష్టు రోగుల వివరాలు నమోదు చేయాలని సూచించారు. వేసవి వ్యాధుల పట్ల ఆరోగ్య ఉప కేంద్రాల్లో అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో మెడికల్ అధికారి చల్ల వంశీకృష్ణ, డిప్యూటీ పారా మెడికల్ అధికారి వాన సురేష్ కుమార్, సీహెచ్‌ఓ పద్మావతి, ఫార్మసిస్ట్ అల్లు చిన్నబాబు సిబ్బంది పాల్గొన్నారు.

కలెక్టర్‌కు అభినందనల వెల్లువ



కలెక్టర్‌ను అభినందిస్తున్న వివిధ శాఖల ఉద్యోగులు

శ్రీకాకుళం పాతబస్టాండ్: రెడ్‌క్రాస్ ద్వారా విశిష్ట సేవలందించినందుకు రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా బంగారు పతకాన్ని అందుకున్న కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్‌కు జిల్లా అధికారులు మంగళవారం ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెడ్‌క్రాస్ ద్వారా రక్త నిల్వల సేకరణ, తలసేమియా, క్షయ, కుష్టు రోగులకు సేవలు అందించడం వంటి అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, టెక్కలి సబ్ కలెక్టర్ రాహుల్‌కుమార్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.రాజేశ్వరి పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

శ్రీకాకుళం పాతబస్టాండ్: జిల్లాలోని పబ్లిక్ యుటిలిటీ సర్వీసెస్ కేసులు విచారించే శాశ్వత లోక్ అదాలత్ ఆఫీసులో మెంబర్ నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా మంగళవారం తెలిపారు. కనీస విద్యార్హత డిగ్రీ ఉండాలని పేర్కొన్నారు. పబ్లిక్ యుటిలిటీ సర్వీసెస్‌లైన ట్రాన్స్‌పోర్టు, పోస్టల్, టెలిఫోన్, విద్యుత్, తాగునీరు, పారిశుద్ధ్యం, ఆస్పత్రి, బీమా, బ్యాంకింగ్, ఉపాధి హామీ పథకం, విద్యాసంస్థలు, హౌసింగ్, రియల్ ఎస్టేట్ తదితర రంగాల్లో అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యమిస్తామని తెలిపారు. ఆసక్తి గల వారు మే 29లోగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, శ్రీకాకుళం జిల్లా ప్రధాన న్యాయమూర్తి కార్యాలయానికి దరఖాస్తులు అందజేయవచ్చని పేర్కొన్నారు.

శ్రీకాకుళం పాతబస్టాండ్: జిల్లాలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టంలో ఉచితంగా కేసులు వాదించేందుకు అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా ఒక ప్రకటనలో తెలిపారు. మూడేళ్ల క్రిమినల్ కేసులు వాదించడంలో అనుభవం కలిగి ఉండాలని పేర్కొన్నారు. పోస్టుకు ఎంపికైన వారు సొంత కేసులు వాదించేందుకు వీలు ఉండదని, కేవలం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ లీగల్ ఎయిడ్ గ్రాంట్ చేసిన కేసులు మాత్రమే వాదించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. దరఖాస్తులను ఈ నెల 19లోగా జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

వలస విద్యార్థులకు భరోసా





- ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చొరవతో స్వగ్రామాలకు మణిపూర్ విద్యార్థులు
- సీఎంపై కృతజ్ఞతల వర్షం
- నాలుగేళ్లలో వందల మందిని కాపాడిన రాష్ట్ర ప్రభుత్వం

మణిపూర్ నుంచి సిక్కోలుకు చేరుకున్న విద్యార్థి అక్షయ్

సాక్షి ప్రతినిధి, శ్రీకాకుళం: ఆపదలో ఉన్న వారికి నేనున్నానంటూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అండగా నిలుస్తున్నారు. ఆపన్న హస్తం అందించి మానవత్వం చాటుకుంటున్నారు. రోగమొచ్చినా, కష్టమొచ్చినా అభాగ్యులకు తోడుగా ఉంటున్నారు. ఎవరికి ఏ అపాయం వచ్చినా ఆపద్బాంధవుడిలా సాయం చేస్తున్నారు. బాధితుల కుటుంబాల్లో జీవన జ్యోతులు వెలిగిస్తున్నారు. రోగం వస్తే ఆరోగ్యశ్రీతో ప్రాణాలు కాపాడుతున్నారు. అక్కడితో కాలేదనుకుంటే ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి సాయమందిస్తున్నారు. విపత్తులు, ప్రమాద సమయాల్లో కొట్టుమిట్టాడుతున్న వారికి నేనున్నానంటూ భరోసానిస్తున్నారు. తాజాగా మణిపూర్‌లో చిక్కుకున్న జిల్లా విద్యార్థులను క్షేమంగా ఇంటికి తీసుకొచ్చేలా చొరవ తీసుకున్నారు.

సీఎం చొరవతో జిల్లాకు..

అధికారంలోకి వచ్చిన దగ్గరి నుంచి సిక్కోలు జిల్లాలో వేలాది మందిని ఆదుకున్న సందర్భాలున్నాయి. కరోనా సమయంలో ఇతర ప్రాంతాల్లో ఉండిపోయిన వారిని జిల్లాకు తీసుకొచ్చారు. రాష్ట్రం కాని రాష్ట్రంలో, దేశం కాని దేశంలో ఉద్యోగాల కోసం వెళ్లి ఇబ్బంది పడుతుంటే వారి సమస్యలు తీర్చి, సొంతూళ్లకు తీసుకొచ్చిన దాఖలాలు ఉన్నాయి. చదువులు, ఉద్యోగాల కోసం వెళ్లి అక్కడ నెలకున్న అనూహ్య పరిస్థితుల నేపథ్యంలో ఇబ్బంది పడుతుంటే నేనున్నానంటూ అభయమిచ్చి, వారికి భరోసా కల్పించి, ప్రభుత్వ నిధులతో వారిని కన్న ఊరికి తీసుకొచ్చిన ఘనత వైఎస్ జగన్‌దే అని చెప్పవచ్చు. ఇలా చెప్పుకుంటూపోతే ఈ నాలుగేళ్లలో గుర్తుకు తెచ్చే సంఘటనలు ఎన్నో ఉన్నాయి. తాజాగా మణిపూర్‌లో అల్లర్ల నేపథ్యంలో మన జిల్లాకు చెందిన విద్యార్థులు అక్కడ నిట్, సెంట్రల్ అగ్రికల్చరల్ యూనివర్సిటీలో చదువుతూ, తిండికి ఇబ్బంది పడుతూ, ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ఉంటే.. వారి వద్దకు ప్రభుత్వమే వెళ్లి, సొంత ఖర్చులు పెట్టి విమానాల ద్వారా వారందరినీ జిల్లాకు తీసుకొచ్చారంటే సీఎం చొరవ, మానవత్వం ఎలాంటిదో స్పష్టమవుతోంది. అలాంటి నాయకుడు మనకు దొరకడం, అది కూడా పాలకుడు కావడం మన అదృష్టమని సాయం పొందిన వారంతా ముక్తకంఠంతో చెబుతున్నారు.

ప్రభుత్వానికి ధన్యవాదాలు

మాపై ఏపీ ప్రభుత్వం చూపిన ప్రేమాభిమానాలు ఎప్పటికీ మర్చిపోలేం. ఇంఫాల్‌లో అగ్రికల్చర్ యూనివర్సిటీలో ఎమ్మెస్సీ ఎకనామిక్స్ సెకెండియర్ చేస్తున్నాను. మణిపూర్‌లో పరిస్థితులు భయానకంగా మారడంతో అక్కడి యూనివర్సిటీ ప్రతినిధులు మమ్మల్ని అప్రమత్తం చేశారు. ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన విమానాల్లో హైదరాబాద్ చేరుకున్నాం.

– తనూజా, ఎస్ఎస్‌వలస

సర్కారు చొరవ అభినందనీయం



ఏపీ ప్రభుత్వం ప్రత్యేక ఫ్లైట్స్‌ను ఏర్పాటు చేసి మమ్మల్ని స్వస్థలాలకు తీసుకురావడం చాలా సంతోషంగా ఉంది. నేను ఎలక్ట్రికల్ విభాగంలో పీహెచ్‌డీ స్కాలర్ చేస్తున్నాను. మణిపూర్‌లో రెండు వర్గాల మధ్య తలెత్తిన విభేదాల కారణంగా అల్లర్లు చెలరేగాయి. ఈ సమయంలో ఏపీ ప్రభుత్వం చొరవ తీసుకుని స్పెషల్ ఫోర్స్, సెంట్రల్ ఫోర్స్ సహాయంతో మమ్మల్ని ప్రత్యేక విమానాల్లో హైదరాబాద్‌కు తరలించింది. అక్కడి నుంచి ట్రైన్‌లో శ్రీకాకుళం చేరుకున్నాం.


– బి.అనిల్ కుమార్, పెదపాడు, శ్రీకాకుళం

రోజుకు లీటరు నీరే..



'మా కాలేజీ సమీపంలోనే పేలుళ్లు జరిగేవి. కనీసం వాష్‌రూమ్‌కు వెళ్లేందుకు కూడా ఇబ్బందికర పరిస్థితులుండేవి. ప్రతిరోజూ కప్పు అన్నం, పప్పుతో సరిపెట్టుకున్నాం. క్షణమొక యుగంగా గడపాల్సి వచ్చింది. నా క్షేమ సమాచారం కోసం తల్లిదండ్రులు వెంకటేశ్వరరావు, పద్మావతి తల్లడిల్లిపోయారు. అక్కడి పరిస్థితులను టీవీల ద్వారా తెలుసుకొని బాధపడ్డారు. చివరకు ఏపీ ప్రభుత్వం చొరవతో బయటపడ్డాం. సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు.

– స్నేహిత్, ఎన్ఐటీ విద్యార్థి, కొండరాగోలు, హిరమండలం



సీఎం స్పందించిన తీరు అద్భుతం

మణిపూర్‌లో రెండు వర్గాల మధ్య చెలరేగిన అల్లర్లతో కర్ఫ్యూ వాతావరణం నెలకొంది. దీంతో తీవ్ర భయాందోళనల నడుమ గడిపాం. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి త్వరితగతిన స్పందించి విద్యార్థులకు ఏమీ కాకుండా అన్ని చర్యలు తీసుకుంది. ప్రభుత్వమే బాధ్యత తీసుకుని అన్ని ఖర్చులను భరించి విమానంలో మమ్మల్ని క్షేమంగా ఇంటికి చేరేలా చర్యలు చేపట్టడం అభినందనీయం. సీఎం జగన్‌కు కృతజ్ఞతలు.

– కె.అక్షయ్, బీటెక్ తృతీయ సంవత్సరం, శ్రీకాకుళం

జిల్లా వాసులను ఆదుకున్న సందర్భాలివి..



- 2018 నవంబర్ 27న పాకిస్తాన్ భద్రతా దళాలకు వీరావల్‌లో సముద్రవేటలో మన జిల్లాకు చెందిన మత్స్యకారులు పట్టుబడ్డారు. దాదాపు 20 మంది పాకిస్తాన్ కరాచీ జైలులో గడిపారు. వారి విడుదల కోసం అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం పెద్దగా ప్రయత్నించలేదు. అధికారంలోకి వచ్చాక వైఎస్ జగన్ ప్రభుత్వం పలు మార్లు కేంద్రంతో సంప్రదింపులు జరిపింది. ఎంపీలు విజయసాయిరెడ్డి, బెల్లాన చంద్రశేఖర్ విదేశాంగ మంత్రితో మాట్లాడి, 2020 జనవరి 6న వారందరినీ విడుదల చేయించి సొంత ఊర్లకు తీసుకొచ్చారు.



- కరోనా వైరస్ వ్యాప్తి కట్టడి కోసం కేంద్రం లాక్‌డౌన్ అమలు చేసినప్పుడు జిల్లాకు చెందిన మత్స్యకారులు గుజరాత్, చెన్నై తదితర ప్రాంతాల్లో చిక్కుకున్నప్పుడు వైఎస్ జగన్ ప్రభుత్వం చొరవ తీసుకుని రూ.3 కోట్లు ఖర్చు పెట్టి జిల్లాకు చెందిన 3064 మంది మత్స్యకారులను 46 బస్సుల ద్వారా వారి ఊర్లకు తీసుకొచ్చింది.



- వజ్రపుకొత్తూరు, పలాస, టెక్కలి, ఇచ్ఛాపురం, సోంపేట, కంచిలి తదితర ప్రాంతాల నుంచి మలేషియా, గల్ఫ్ దేశాలకు ఉపాధి పనుల కోసం వలస వెళ్లి ఏజెంట్ల చేతిలో మోసపోయి, దిక్కుతోచని స్థితిలో బాధితులు ఉన్న విషయాన్ని తెలుసుకుని మంత్రి సీదిరి అప్పలరాజు సకాలంలో స్పందించి, సీఎంతో మాట్లాడి, కేంద్రంతో సంప్రదింపులు జరిపి, వారందరినీ క్షేమంగా ఊళ్లకొచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది.



- సింధు నది పుష్కరాలకు జిల్లాలోని సోంపేట, నరసన్నపేట, ఇచ్ఛాపురం తదితర ప్రాంతాల నుంచి వెళ్లిన యాత్రికులు ట్రావెల్ ఏజెన్సీ నిర్వాకంతో ఇబ్బందులు పడగా సీఎంఓ అధికారులు సకాలంలో స్పందించారు. ఇబ్బందులు పడ్డ వారి ఇక్కట్లను తీర్చారు. సరిపడా డబ్బులు ఇవ్వలేదని ట్రావెల్ ఏజెన్సీ ఓ గదిలో పెట్టి నిర్బంధించగా, బాధితులు సెల్ఫీ వీడియో ద్వారా ఆర్తనాదాలు పెట్టగా, వైఎస్ జగన్ ప్రభుత్వం వెంటనే స్పందించి కేంద్ర హోం మంత్రిత్వ శాఖతో మాట్లాడి నిర్బంధంలో ఉన్న వారందరినీ విడిచి పెట్టేలా చేసింది.
- రష్యా దాడుల నేపథ్యంలో ఉక్రెయిన్‌లో వైద్య, ఇతర కోర్సులు, ఉద్యోగాల కోసం వెళ్లిన జిల్లాకు చెందిన 20 మంది ఇబ్బందులు పడుతుంటే.. వెంటనే సీఎం జగన్ ప్రభుత్వం స్పందించి, కేంద్ర విదేశాంగ మంత్రితో మాట్లాడి, వారందరినీ సొంతిళ్లకు క్షేమంగా చేరేలా చర్యలు తీసుకుంది.



- టర్కీ భూకంప సమయంలో కూడా వైఎస్ జగన్ ప్రభుత్వం తక్షణమే స్పందించింది. పలాస, కంచిలి, కవిటి, సోంపేట, ఇచ్ఛాపురం, సంతబొమ్మాళి మండలాలకు చెందిన వారంతా అక్కడ చిక్కుకుని ఇబ్బంది పడుతుంటే, వారి యోగక్షేమాలను ఎప్పటికప్పుడు తెలుసుకుని, వారి కుటుంబీకులకు తెలియజేసి, బాధితులకు ఏం అవసరమో తెలుసుకుని, తగు అవసరాలను తీర్చింది.



- తాజాగా మణిపూర్‌లో అల్లర్లు చెలరేగడంతో కర్ఫ్యూ విధించిన నేపథ్యంలో మన జిల్లాకు చెందిన విద్యార్థులు 10మందికి పైగా అక్కడ ఇబ్బంది పడ్డారు. మన జిల్లాకు చెందిన వారే కాకుండా రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల విద్యార్థులు కూడా తుపాకులు, బాంబుల మోతలతో నిద్రలేని రాత్రులు గడపడమే కాకుండా తిండి, నీరు లేని పరిస్థితిలో భయాందోళనకు గురయ్యారు. ముఖ్యంగా సెంట్రల్ అగ్రికల్చర్ యూనివర్సిటీ, నిట్‌లో చదివిన పిల్లలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని బతుకు జీవుడా గడిపిన పరిస్థితి ఏర్పడింది. పరిస్థితిని గమనించిన వైఎస్ జగన్ ప్రభుత్వం సకాలంలో స్పందించి, సొంత నిధులతో విమానాలు ఏర్పాటు చేసి, వారందరినీ సొంత ఊళ్లకు తీసుకొచ్చింది.



సమస్యలు ఓపికతో వినండి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్. చిత్రంలో ప్రత్యేకాధికారి సిద్దార్థ జైన్, ఎస్పీ రాధిక తదితరులు

- సరైన సమాధానంతోనే అర్జీదారు సంతృప్తి
- ప్రతి సచివాలయంలోనూ జగనన్నకు చెబుదాం టోల్ ఫ్రీ నంబర్
- జిల్లా అధికారుల సమావేశంలో ప్రత్యేకాధికారి సిద్ధార్థ్ జైన్

శ్రీకాకుళం పాతబస్టాండ్: సరైన సమాధానంతోనే అర్జీదారు సంతృప్తి చెందుతారని ప్రత్యేకాధికారి సిద్ధార్థ్ జైన్ అన్నారు. మంగళవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహించిన 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమం వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమం ఆవశ్యకత తెలిసేలా ప్రతి సచివాలయాలలో టోల్ ఫ్రీ నంబర్ 1902 అందుబాటులో ఉంచాలన్నారు. వ్యక్తిగత సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, రైతులు, అక్కాచెల్లెమ్మలు, ప్రభుత్వ సేవలు పొందడం, రైతు భరోసా కేంద్రాలు, ఆర్బీకే, వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లు, అంగన్‌వాడీ, ఆరోగ్యశ్రీ సేవలు, రెవెన్యూ తదితర అన్ని సమస్యలపైనా అర్జీదారులకు సంతృప్తికర సమాచారం అందాలన్నారు. సమస్య ఓపికతో విని అర్థం చేసుకొని సమాధానం చెప్పాలని స్పష్టం చేశారు. శాఖాపరమైన సమస్య కాకపోతే సంబంధిత శాఖకు పంపించాలన్నారు. వ్యవసాయ శాఖ కమిషనర్ చౌదరి చిరంజీవి మాట్లాడుతూ అందరూ సమన్వయంతో పని చేయాలన్నారు. కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్ మాట్లాడుతూ వీలైనంత వరకు మండల, గ్రామ స్థాయిలోనే సమస్యలు పరిష్కరించాలన్నారు. ఎస్పీ జి.ఆర్.రాధిక మాట్లాడుతూ మనస్థాయిలో బాగా పని చేస్తే జగనన్నకు చెబుదాం అవసరమే ఉండదన్నారు. ఎమ్మెల్సీ నర్తు రామారావు మాట్లాడుతూ సమస్యలు తెలియజేసి పరిష్కరించుకోవాలన్నారు. కళింగ వైశ్య కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు మాట్లాడుతూ స్పందనకు వచ్చే అర్జీని అధికారులంతా పరిష్కరిస్తున్నారన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, టెక్కలి సబ్ కలెక్టర్ రాహుల్‌కుమార్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.రాజేశ్వరి, ఆర్డీఓలు బి.శాంతి, సీతారామమూర్తి, జెడ్పీ సీఈవో వెంకటరామన్, డీపీఓ రవికుమార్, ఏపీసీ జయప్రకాష్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ ప్రసాదరావు, బీసీ సంక్షేమాధికారి ఇ.అనూరాధ, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చల్లా ఓబులేసు, డీఆర్‌డీఏ పీడీ విద్యాసాగర్, ఆర్‌అండ్‌బీ ఎస్ఈ కాంతిమతి, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ జయంతి, డీఎస్‌ఓ వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

ఈతరం ఉత్సాహం



నగరంలోని సమ్మర్ క్యాంప్‌లు విద్యార్థులతో కళకళలాడుతున్నాయి. స్విమ్మింగ్ నేర్చుకునేందుకు చిన్నారులు ఆసక్తి చూపుతుండడంతో ఈత కొలనుల వద్ద శిక్షకులు, పిల్లల తల్లిదండ్రులతో సందడి కనిపిస్తోంది. ఉదయం సాయంత్రం వేళల్లో ఇలా శిక్షణ తీసుకుంటూ విద్యార్థులు ఎంజాయ్ చేస్తున్నారు.

–ఫొటోలు: సాక్షి ఫొటోగ్రాఫర్, శ్రీకాకుళం







సంఘాల బలోపేతమే లక్ష్యం



చీపుర్లను పరిశీలిస్తున్న రత్నాచార్యులు

పాతపట్నం: రైతు ఉత్పత్తిదారుల సంఘాలను బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అమరావతి ఉద్యానవనశాఖ కమిషనర్ కార్యాలయం సీనియర్ ఆఫీసర్(ఏడీ) ఎస్వీ రత్నాచార్యులు అన్నారు. మండలంలోని ప్రహరాజపాలెంలో బ్రెడ్స్ కార్యాలయంలో రైతుల ఉత్పత్తుల సేకరణ కేంద్రం (కలెక్షన్ సెంటర్)ను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 28 రైతుల ఉత్పత్తుల సేకరణ కేంద్రాలు మంజూరు కాగా, అందులో 18 కేంద్రాలు పూర్తయ్యాయన్నారు. ఒక్కో సెంటర్‌కు రూ.15 లక్షలు, ప్రభుత్వం రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు రూ.13.50 లక్షలు సబ్సిడీ అందిస్తుందన్నారు. నిర్మాణాలు పూర్తయితే రైతులు తమ పంటను, ఉప ఉత్పత్తులను మార్కెట్‌లో మద్దతు ధర వచ్చేవరకు నిల్వ చేసుకోవచ్చని చెప్పారు. హోల్‌సెల్ వ్యాపారులు సైతం నేరుగా కలెక్షన్ సెంటర్‌కు, సేకరణ కేంద్రాల వద్దకు వచ్చి పంటలను కొనుగోలు చేసుకోవచ్చని తెలిపారు. కలెక్షన్ సెంటర్లపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. అనంతరం బెడ్స్ కార్యాలయం కలెక్షన్ సెంటర్‌లో జీడి పిక్కలు, చీపుర్లు, మామిడికాయలను పరిశీలించారు. అనంతరం బ్రెడ్స్ కార్యాలయంలో గిరిజన రైతులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఆయనతోపాటు జిల్లా ఉద్యానవన శాఖాధికారి ఆర్.వి.ప్రసాద్, ఇన్‌చార్జి ఉద్యానవనశాఖాధికారి కె.సునీత, బెడ్స్ డైరెక్టర్ వి.సాంబమూర్తి, కోఆర్డినేటర్ ఆనంద్, డి.రాజ్యలక్ష్మి, సంతు పాల్గొన్నారు.

అంబరాన్నంటిన సంబరం



ఉద్దానం ప్రజల ఆరాధ్యదైవం చింతామణి అమ్మవారి సంబరాలు మంగళవారం అంబరాన్నంటాయి. వివిధ గ్రామాలకు చెందిన భక్తులు భారీగా తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి ప్రతిరూపంగా భావించే గజముద్దను మేళతాళాలతో బాణసంచా కాలుస్తూ యువత నృత్యాలు చేస్తూ ఊరేగించారు. –కవిటి

ఆదిత్యుని సన్నిధిలో హాస్యనటులు

అరసవల్లి సూర్యనారాయణ స్వామిని బుల్లితెర హాస్యనటుడు రామ్‌ప్రసాద్, బిగ్ బాస్ ఫేం శ్వేతావర్మ, యాంకర్ అంకిత మంగళవారం దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, అర్చకులు గౌరవ స్వాగతం పలికారు. – అరసవల్లి



విత్తనం.. సీసాలో భద్రం



మురగడలోవ గ్రామానికి చెందిన గిరిజనులు విత్తనాలు దాచుకునేందుకు సరికొత్త పద్ధతిని అవలంబించారు. ఖాళీ డ్రింక్ బాటిళ్లు, ఇతర ప్లాస్టిక్ సీసాల్లో అపరాలైన పెసలు, మినుము, కంది వంటి విత్తనాలను భద్రపరుస్తున్నారు. ఇలా చేయడం వల్ల ఏడాది వరకు విత్తనాలకు పురుగు పట్టదని చెబుతున్నారు. – ఎల్.ఎన్.పేట

వైభవంగా వసంతోత్సవం

వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ వాసుదేవునికి వసంతోత్సవం వైభవంగా జరిగింది. స్వామివారిని నిజరూపుని గావించి క్షీర, మకరంద, పసుపు జలాలతో అభిషేకం చేశారు. ఆలయం పునః ప్రతిష్ఠ జరిగి 14 ఏళ్ల పూర్తయిన సందర్భంగా వసంతోత్సవం నిర్వహించినట్టు ప్రధానార్చకులు కూర్మాచార్యులు చెప్పారు. – మందస



మండుటెండలో..



ఎండలు మండుతున్నాయి. బయటకు రావాలంటేనే ఒకటికిరెండు సార్లు ఆలోచించాల్సిన పరిస్థితి. అలాంటిది పసిపిల్లలతో కాశీబుగ్గ ఎల్‌సీ గేటు వద్ద కొందరు యాచకత్వం చేయిస్తున్నారు. నెలల వయసున్న పిల్లలను మహిళలు పట్టుకుని గేటు వద్ద ఆగే బస్సుల్లోకి వెళ్లి యాచిస్తున్నారు. – కాశీబుగ్గ

క్లుప్తంగా

పోరాటం మరింత ఉద్ధృతం



మాట్లాడుతున్న బొప్పరాజు వెంకటేశ్వర్లు

శ్రీకాకుళం పాతబస్టాండ్: సమస్యలపై స్పందించనప్పుడు పోరాటాలే శరణ్యమని, మరింత ఉద్ధృతంగా పోరాటాలు చేసేందుకు సిద్ధంగా ఉండాలని ఏపీ జేఏసీ అమరావతి అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు ఉద్యోగులకు పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ ఆడిటోరియంలో ఏపీ జేఏసీ అమరాతి మూడో దశ ఉద్యమాల ప్రాంతీయ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చలో విజయవాడ ప్రోగ్రాంను ఉద్యోగ, ఉపాధ్యాయ, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్‌తో నిర్వహిస్తామని, ఉద్యోగులంతా కలిసి రావాలని పిలుపునిచ్చారు. ప్రతి ఉద్యోగి తమ సమస్యలను 100 మందికి తెలియజేయాలని కోరారు. అన్ని ఉద్యోగ సంఘాలు ఏకతాటిపైకి వచ్చి భవిష్యత్ కార్యాచరణపై ప్రణాళిక సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జేఏసీ ప్రధాన కార్యదర్శి పలిశెట్టి దామోదరరావు, రాష్ట్ర కోశాధికారి వి.వి.మురళీకష్ణ, ఏపీ ఆర్ఎస్ఎస్ జిల్లా అధ్యక్షుడు కె.శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి బి.వి.వి.ఎస్ రాజు, రెవెన్యూ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.వేణుగోపాలరావు, రెవెన్యూ సంఘం ప్రతినిధులు జి.ఎల్.ఈ.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి ధర్మానను కలిసిన కమిషనర్ సిద్ధార్థ్ జైన్



మంత్రి ధర్మాన ప్రసాదరావుతో కమిషనర్

శ్రీకాకుళం రూరల్: జిల్లా పర్యటనకు వచ్చిన సర్వే, భూ రికార్డుల కమిషనర్ సిద్ధార్థ్ జైన్ రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ స్టాంప్స్ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావును పెదపాడులోని క్యాంప్ కార్యాలయంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాకు సంబంధించి భూ సర్వే విషయాలపై చర్చించారు.

రఘు ఇంజినీరింగ్ కళాశాలకు నాక్-ఏ ప్లస్ గ్రేడ్



మాట్లాడుతున్న కళాశాల చైర్మన్ రఘు కలిదిండి

శ్రీకాకుళం అర్బన్: రఘు ఇంజినీరింగ్ కళాశాలకు జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకమైన నాక్-ఏ ప్లస్ గ్రేడ్ గుర్తింపు లభించినట్లు రఘు విద్యాసంస్థల చైర్మన్ కలిదిండి రఘు తెలిపారు. మంగళవారం శ్రీకాకుళంలోని ఓ ప్రవేటు అతిథిగృహంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత నెలలో నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్ (నాక్) నిపుణుల బృందం రెండు రోజులపాటు కళాశాలలో మౌలిక వసతులు, మానవ వనరులు, ప్రయోగశాలలు వంటివి ప్రత్యక్షంగా పరిశీలించి అత్యుత్తమ ర్యాంకు అందించాయన్నారు. దీనికి సంబంధించిన అధికారిక ఉత్తర్వులు కళాశాలకు చేరాయని తెలిపారు. ఇప్పటికే రఘు ఇంజినీరింగ్ కళాశాలకు అటానమస్ గుర్తింపు, ఎన్‌బీఏ గుర్తింపును సైతం కలిగి ఉన్నాయని వివరించారు. సమావేశంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్ శ్రీనివాసు, విభాగాధిపతులు శ్రీనాథ్‌రాజు, ఎస్.చైతన్య, ఆర్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వేచ్ఛావతి సంబరాలు



అమ్మవారి ప్రతిమను మోస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ

ఇచ్ఛాపురం: ఇచ్ఛాపురం గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. మంగళవారం రాత్రి రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్యశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు, జెడ్పీ చైర్ పర్సన్ పిరియా విజయ, ఎమ్మెల్సీ నర్తు రామారావు తదితరులు గ్రామదేవతను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

ఒడిశా నుంచి గంజాయి

- విశాఖ మీదుగా ఇతర రాష్ట్రాలకు రవాణా
- వినియోగం నుంచి విక్రయం వరకు గట్టి నిఘా
- తరచూ దాడులతో పెరుగుతున్న కేసులు
- విశాఖ నగర పోలీస్ కమిషనర్ త్రివిక్రమ్ వర్మ వెల్లడి
- గంజాయి నియంత్రణపై విశాఖ రేంజ్ పరిధిలోని ఎస్పీల సమీక్ష



మాట్లాడుతున్న విశాఖ నగర పోలీస్ కమిషనర్ త్రివిక్రమ్ వర్మ, చిత్రంలో డీఐజీ హరికృష్ణ, ఎస్పీలు

దొండపర్తి : 'ఒడిశా నుంచి.. రోడ్డు, రైలు, జల రవాణా సదుపాయాలు ఉన్న విశాఖ మీదుగా ఇతర రాష్ట్రాలకు గంజాయి రవాణా అవుతోంది. వినియోగదారుల నుంచి విక్రయదారుల వరకు సప్లయ్ చైన్‌పై పోలీసుల డేగ కన్ను ఉంది. ఇందుకోసం పక్క రాష్ట్రాల పోలీస్ అధికారుల సమన్వయంతో అనేక మంది విక్రయదారులను అరెస్టు చేశాం. గంజాయి రవాణాకు అడ్డుకట్టవేయడంతో పాటు వ్యాపారులపై పీడీ యాక్ట్ నమోదు చేసి కఠినంగా వ్యవహరిస్తాం'అని విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ సి.ఎం.త్రివిక్రమ్ వర్మ స్పష్టం చేశారు. పోలీస్ సమావేశ మందిరంలో విశాఖ రేంజ్ పరిధిలో శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల ఎస్పీలతో డీఐజీ హరికృష్ణతో కలిసి ఒడిశా నుంచి గంజాయి రవాణా నియంత్రణపై సీపీ సమావేశం నిర్వహించారు. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. విశాఖలో గంజాయి సాగుకు అవకాశం లేదని తేల్చి చెప్పారు. ఒడిశా రాష్ట్రంలోని కోరాపుట్, ఇతర ప్రాంతాలో గంజాయి సాగు చేసి.. అక్కడి నుంచి అనేక మార్గాల్లో విశాఖకు తీసుకువచ్చి.. ఇక్కడి నుంచి ఇతర రాష్ట్రాలకు సరఫరా చేస్తున్నారని చెప్పారు. అటువంటి వారిపై గట్టి నిఘా పెట్టినట్లు చెప్పారు. కేవలం వినియోగదారులను పట్టుకోవడమే కాకుండా వారికి ఎవరు విక్రయించారు? ఎలా వచ్చింది? ఇలా మొత్తం సప్లయ్ చైన్ లింక్‌పై దృష్టి పెడుతున్నామని వివరించారు. ఇటీవల పెందుర్తిలో పట్టుకున్న 450 కిలోల గంజాయి కేసులో అసలు సూత్రధారి కోరాపుట్‌కు చెందిన వ్యక్తిగా గుర్తించినట్లు చెప్పారు. విశాఖ మీదుగా ఢిల్లీకి తీసుకువెళ్లే ప్రయత్నంలో వారిని పట్టుకున్నట్లు వెల్లడించారు.

నిఘాతో పెరుగుతున్న కేసులు..

గట్టి నిఘా పెట్టి విస్తృతంగా తనిఖీలు చేస్తున్న కారణంగానే కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయని సీపీ తెలిపారు. ఆయా రాష్ట్రాల అధికారులతో సమన్వయం చేసుకుంటూ గంజాయి వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. దీని కారణంగానే 2021లో 221 కేసుల్లో 2,700 కిలోల గంజాయిని సీజ్ చేసినట్లు తెలిపారు. 2022లో 255 కేసుల్లో 6,200 కేజీలు, ఈ ఏడాది నాలుగు నెలల్లో 88 కేసుల్లో 382 మందిని అరెస్టు చేసి 1800 కిలోల గంజాయిని సీజ్ చేసినట్లు వెల్లడించారు. ఇతర రాష్ట్రాల నుంచి నగరానికి వచ్చి హోటళ్లలో బస చేసే వారిపై కూడా నిఘా పెట్టినట్లు చెప్పారు. హోటళ్లలో ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని.. నగరంలోని 510 హోటళ్ల యజమానులకు నోటీసులు జారీ చేశామన్నారు. 165 ట్రాన్స్‌పోర్టు సంఘాలకు నోటీసులివ్వగా.. ఓ ట్రాన్స్‌పోర్ట్ సంస్థ ప్రతినిధి ఇచ్చిన సమాచారంతోనే 40 కిలోల గంజాయిని రవాణా చేస్తున్న వారిని అరెస్ట్ చేశామన్నారు. గంజాయి వినియోగించడం వల్ల కలిగే దుష్ప్రభావాలపై యువత, విద్యార్థులకు తెలియజేస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

పీడీ యాక్ట్ నమోదు చేస్తాం..

గంజాయిని రెగ్యులర్‌గా రవాణా, వ్యాపారం చేసే వారి జాబితాను సిద్ధం చేశామని సీపీ తెలిపారు. వీరిపై పీడీ యాక్ట్ అమలుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామన్నారు. వీరిలో కొంత మంది జైలులో ఉన్నారని, వారు బయటకు వచ్చిన తర్వాత చర్యలు తీసుకుంటామన్నారు. ఒడిశా నుంచి విశాఖకు గంజాయి రాకుండా చెక్‌పోస్టులను ఏర్పాటు తనిఖీలు ముమ్మరం చేస్తామన్నారు.

అల్లూరి జిల్లాలో నియంత్రణలో సాగు..

గంజాయి సాగు జరిగే అల్లూరి సీతారామరాజు జిల్లాలో పరిస్థితి పూర్తిగా అదుపులోకి వచ్చిందని డీఐజీ హరికృష్ణ తెలిపారు. 2021లో పరివర్తన కార్యక్రమం ప్రారంభించిన తర్వాత గంజాయి సాగు నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. అప్పట్లో ఆ జిల్లాలో సాగైన 7,515 ఎకరాలను గుర్తించి పూర్తిగా ధ్వంసం చేశామన్నారు. గంజాయి సాగు కారణంగా కలిగే అనర్థాలను గిరిజనులకు వివరించడంతో పాటు ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించినట్లు చెప్పారు. గంజాయి సాగును పూర్తిగా నియంత్రించేందుకు ఇంటిలిజెన్స్ నుంచే కాకుండా శాటిలైట్ ఇమేజ్‌ల ద్వారా గుర్తించి 1,039 ఎకరాలను ధ్వంసం చేశామన్నారు. ప్రస్తుతం అల్లూరి జిల్లాలో గంజాయి సాగు దాదాపుగా నియంత్రణలోకి వచ్చినప్పటికీ.. ఒడిశా నుంచి అల్లూరి జిల్లా మీదుగా గంజాయి రవాణా అవుతున్న విషయాన్ని గుర్తించామన్నారు. దీంతో ఆ రాష్ట్ర పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ చెక్‌పోస్టులను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఆరుగురు వ్యాపారులపై పీడీ యాక్ట్ నమోదు చేసి అరెస్టు చేశామన్నారు. గంజాయి రవాణా, వ్యాపారులకు సంబంధించి సమాచారాన్ని తెలియజేసేందుకు 14500 టోల్ ఫ్రీ నంబర్ కూడా అందుబాటులో ఉందన్నారు.

అనకాపల్లిలో నాలుగు చెక్‌పోస్టులు..

అనకాపల్లి ఎస్పీ మురళీకృష్ణ మాట్లాడుతూ గంజాయి రవాణా నియంత్రణ కోసం 24 గంటలు తనిఖీ చేసేందుకు నాలుగు చెక్‌పోస్టులను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పోలీస్ కంట్రోల్ రూమ్ నుంచే వాటిని పర్యవేక్షించేలా అనుసంధానం చేశామన్నారు. గతేడాది 224 కేసుల్లో 521 మంది అరెస్టు చేసినట్లు తెలిపారు. ఇందులో 217 మందిపై సస్పెక్ట్, రౌడీషీట్లు తెరిచామన్నారు. అల్లూరి సీతారామరాజు ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి సాగు పూర్తి అదుపులో ఉందన్నారు. రైతులను ప్రత్యామ్నాయ పంటల సాగుపై ప్రోత్సహించేందుకు అవసరమయ్యే విత్తనాలు అందించే విషయమై.. ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. రెవెన్యూ, ఇతర శాఖల సమన్వయంగా జిల్లాలో గంజాయి సాగును పూర్తిగా నియంత్రణలోకి తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. పార్వతీపురం మన్యం ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి సాగు లేనప్పటికీ కోరాపుట్, రాయగడ్ నుంచి గంజాయి రవాణా అవుతోందన్నారు. ఆయా ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శ్రీకాకుళం ఎస్పీ రాధిక మాట్లాడుతూ జిల్లాలో మూడేళ్లలో కేవలం 8 మంది వినియోగదారులను గుర్తించామన్నారు. ఒడిశా నుంచి గంజాయి రవాణా నియంత్రణ కోసం ఇచ్ఛాపురం, ఆమదాలవలస ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. క్యాంపస్ కాప్స్ పేరుతో విద్యార్థులకు చట్టాలపై ఐదు రోజుల పాటు శిక్షణ కార్యక్రమాలు అమలు చేశామన్నారు. విజయనగరం ఎస్పీ ఎం.దీపిక మాట్లాడుతూ 19 కేసుల్లో 46 మంది స్థానిక గంజాయి వ్యాపారులను అరెస్టు చేసినట్లు వివరించారు. జిల్లాలో 4 స్టాటిక్, 7 డైనమిక్ చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి పటిష్ట నిఘా పెట్టినట్లు చెప్పారు. దీంతో గత నాలుగు నెలల్లో 145 అంతర్ రాష్ట్ర గంజాయి వ్యాపారులను అరెస్ట్ చేశామన్నారు.

నిబంధనల మేరకే కబ్జాల తొలగింపు



సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు

మందస: 'గత ప్రభుత్వం, టీడీపీ హయాంలో తెలుగుదేశం పార్టీ నాయకులు భూకబ్జాలకు పాల్పడ్డారు. ప్రభుత్వ భూములను యథేచ్ఛగా ఆక్రమించుకున్నారు. వీటిని తొలగించమని చెబితే తిరిగి ఆరోపణలు చేస్తున్నారు..' అంటూ వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు ధ్వజమెత్తారు. మందస పట్టణంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఎంపీపీ డొక్కరి దానయ్య, వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు అగ్గున్న సూర్యారావు, సర్పంచ్ చెరుకుపల్లి యల్లమ్మ, లక్ష్మణమూర్తి, ఎంపీటీసీలు కంచి బెహరా, దువ్వు గౌరమ్మ, గిన్ని తిరుపతిరెడ్డి, యర్రగుంట్ల కృష్ణమోహన్, పట్టణ అధ్యక్షుడు సిందిరి జగన్, మట్ట ఆనందరావు మాట్లాడుతూ కొర్నాన నాగేశ్వరరావు, దేవరశెట్టి మార్కండేయులు, ప్రకాశ్‌పాణిగ్రాహి తమవిగా చెబుతున్న భూములు ఎలా వచ్చాయో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. గాయత్రి నగర్‌లో చెరువులను, శ్రీషిరిడిసాయిబాబా ఆలయం వద్ద ప్రభుత్వ భూములను టీడీపీ నాయకులు కబ్జా చేశారని ఆరోపించారు. రాజావారి చెరువు గట్టుపై నాగేశ్వరరావుకు ఒక సెంటు భూమి ఇవ్వగా.. మరింత భూమిని కబ్జా చేసి ప్రభుత్వ కార్యాలయాల సమీపంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతుండడంతో అధికారులు ఆక్రమణలను తొలగించారని స్పష్టం చేశారు. పలాస, మందస, వజ్రపుకొత్తూరులలో కూడా ఆక్రమణలను తొలగించే ప్రక్రియ మొదలైందన్నారు. తాతతండ్రులు 60 ఏళ్ల పరిపాలించారని చెబుతున్న టీడీపీ నాయకులే ఆక్రమణలకు పాల్పడ్డారని దుయ్యబట్టారు. టీడీపీ కార్యకర్త చేసిన కబ్జాను తొలగించడానికి అధికారులు ప్రయత్నిస్తుంటే.. గౌతు కుటుంబం వారిని కాపాడడానికి హడావుడి చేయడం తగదన్నారు. గీత కార్మిక కుటుంబానికి చెందిన సిందిరి జగన్‌ను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడుగా నియమిస్తే.. ఓర్వలేని టీడీపీ అధినాయకులు దౌర్జన్యం, దాడి చేయిస్తున్నారన్నారు. మంత్రి సీదిరి అప్పలరాజు మందసను అభివృద్ధి చేస్తున్నారని, దీంతో ఓర్వలేని దేశం నాయకులు డ్రామాలాడుతున్నారని మండిపడ్డారు. సమావేశంలో వైస్ సర్పంచ్ జీనగ భైరాగి, పార్టీ నాయకులు కొండల ఢిల్లేశ్వరరావు, దువ్వు జగదీష్, యర్నాగుల శ్రీనివాసరావు, మద్దిల రామారావు, సుగ్గు కోటి, తలగాన హరికృష్ణ, కొయిల ఈశ్వరరావు, పొందర దుదిష్టి పాల్గొన్నారు.

కక్షసాధింపు తగదు..

మందస: మందసలో సామాన్యులపై ప్రతాపం చూపుతున్నారని మాజీ ఎమ్మెల్యే గౌతు శ్యామసుందర శివాజీ ఆరోపించారు. మందసలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చట్టపరిధిలో అధికారులు పనులు చేసుకోవాలని హితవు పలికారు. కక్ష సాధింపు చర్యలు సరికాదన్నారు. ఆయనతో పాటు పార్టీ నాయకులు భావన దుర్యోధన, డుంకురు తిరుపతి, రట్టి లింగరాజు ఉన్నారు.

డెంగీ జ్వరాలపై అప్రమత్తం



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్

శ్రీకాకుళం పాతబస్టాండ్: డెంగీ, మలేరియా జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్ అధికారులను ఆదేశించారు. ఈ నెల 16న జాతీయ డెంగీ నివారణ దినం సందర్భంగా మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న వర్షాకాలంలో అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్, డీపీఓ సమన్వయంతో మెలిగి కాలువల్లో అడ్డు లేకుండా చేయాలన్నారు. మూడు వేల పాఠశాలలకు దోమతెరలు సరఫరా చేయాలని డీఎంఓను ఆదేశించారు. మున్సిపాలిటీ పరిధిలోని ఇరుకు వీధులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. తాగు నీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జ్వరపీడితుల రక్తనమూనాలు పరీక్షించాలన్నారు. సీహెచ్‌సీ, జీజీహెచ్ పరిధిలో మలేరియా, డెంగీ కేసులు నమోదు కాకుండా చూసుకోవాలన్నారు. పారిశుద్ధ్య సిబ్బందితో యాంటీ లార్వా స్ప్రే చేయించాలని ఆదేశించారు. ప్రతి శుక్రవారం గ్రామాల్లో డ్రై డే నిర్వహించాలని సూచించారు. డీఎంహెచ్‌ఓ డాక్టర్ బి.మీనాక్షి, డీఎంఓ సత్యనారాయణ మాట్లాడుతూ మలేరియా, డెంగీ పరీక్షలకు ర్యాపిడ్ కిట్స్ సరఫరా చేసినట్లు వివరించారు. సమావేశంలో మత్స్య శాఖ జేడీ శ్రీనివాసరావు, మహిళా శిశు సంక్షేమ శాఖ పీడీ జి.జయదేవి, జెడ్పీ సీఈఓ వెంకటరామన్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చల్లా ఓబులేసు, బీసీ సంక్షేమ శాఖ అధికారులు ఇ.అనూరాధ, గడ్డెమ్మ, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ ప్రసాదరావు, అదనపు డీఎంహెచ్‌ఓ డాక్టర్ అనూరాధ, పరిశ్రమల శాఖ ఏడీ ఆర్.వి.రమణారావు, యూపీహెచ్‌సీ వైద్యాధికారి జె.కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

వేసవి విషాదం

- వేర్వేరు ఘటనల్లో ఇద్దరు విద్యార్థుల మృతి
- చెరువులో మునిగి ఒకరు.. పాముకాటుకు మరొకరు బలి



సవర రమ్య మృతదేహం



మృతి చెందిన రాకేష్

పాతపట్నం: మండలంలోని శోభ పంచాయతీ గులిమిసింగిగూడకు చెందిన తొమ్మిదో తరగతి చదివిన విద్యార్థిని సవర రమ్య(16) మంగళవారం పాము కాటుతో మృతి చెందిందని ఎస్ఐ ఎస్.కామేశ్వరరావు తెలిపారు. గులిమిసింగిగూడకు చెందిన సవర రమ్య మెళియాపుట్టి మండలం నెలబొంతు గిరిజన ఆశ్రమ పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుకుని వేసవి సెలవులకు స్వగ్రామం గులిమిసింగి గూడ వచ్చింది. వేసవి సెలవులు కావడంతో పెద్దసున్నాపురం పంచాయతీ బంబురుగూడలో ఉంటున్న మేనత్త చిన్నింటి లక్ష్మమ్మ ఇంటికి వెళ్లింది. సోమవారం రాత్రి భోజనం చేసి ఇంట్లో నేలపై పడుకున్నారు. ఇంతలో రమ్యకు పాటు కాటు వేసింది. ఆ విషయం గమనించలేదు. మంగళవారం తెల్లవారుజామున రమ్య లేచి కడుపునొప్పి అని చెప్పడంతో వెంటనే ఆర్ఎంపీ వైద్యుడ్ని సంప్రదించారు. పాటు కాటు వేసిందని చెప్పడంతో వెంటనే ఒడిశా రాష్ట్రం పర్లాకిమిడి జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి పాతపట్నం సీహెచ్‌సీకి తీసుకురాగా చికిత్స పొందుతూ మృతి చెందింది. తండ్రి సవర రాజారావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ కామేశ్వరరావు తెలిపారు.

స్నానానికి వెళ్లి..

సంతబొమ్మాళి: కోటబొమ్మాళి మండలం కురుడు గ్రామానికి చెందిన 8వ తరగతి విద్యార్థి పేరిశెట్టి రాకేష్ (14) చెరువులో జారిపడి మృతి చెందాడు. వేసవి సెలవులు కావడంతో రాకేష్ శివరాంపురంలోని తన అమ్మమ్మ ఇంటికి వచ్చాడు. అక్కడి నుంచి సోమవారం పక్క గ్రామమైన పెద్ద తుంగాంలోని బంధువుల ఇంటికి వెళ్లాడు. మంగళవారం ఉదయం స్నానానికి చెరువు వద్దకు వెళ్లగా జారిపడి మునిగిపోయాడు. ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో మృతిచెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కోటబొమ్మాళి సామాజిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. తండ్రి గోవిందరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మధుసూదనరావు తెలిపారు.

మూల్యాంకనం పరిశీలన

ఎచ్చెర్ల క్యాంపస్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలో జరుగుతున్న పీజీ మొదటి, మూడు సెమిస్టర్, బీఎడ్ మూడో సెమిస్టర్ మూల్యాంకన ప్రక్రియను వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ నిమ్మ వెంకటరావు మంగళవారం పరిశీలించారు. నిర్ణీత సమయంలో వేల్యుయేషన్ పూర్తి చేయాలని సూచించారు. త్వరలోనే ఫలితాలు విడుదల చేస్తామని చెప్పారు.

అ'పూర్వ' కలయిక



జిల్లాలోని ఎచ్చెర్ల (పోలీస్‌క్వార్టర్స్) ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1999-2000 బ్యాచ్‌కు చెందిన టెన్త్ క్లాస్ విద్యార్థుల అపూర్వ కలయిక మంగళవారం ఘనంగా జరిగింది. పాఠశాల సమీపంలోని కోదండరామ ఆలయానికి ఆనుకుని ఉన్న ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో తమ గురువుల ఆశీస్సులను తీసుకుని, వారిని ఘనంగా సత్కరించారు. నాటి తీపిజ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. – శ్రీకాకుళం న్యూకాలనీ

బులియన్

విశాఖపట్నం	
బంగారం(24సి. 10గ్రా.)	61,750–00
బంగారం(22సి. 10గ్రా.)	56,600–00
వెండి (కిలో)	82,700–00

కోడిగుడ్ల ధరలు

హోల్‌సేల్ ధరలు (100 గుడ్లు)	
విశాఖపట్నం	రూ. 475.00
విజయనగరం	రూ. 479.00
శ్రీకాకుళం	రూ. 479.00

చికెన్

బ్రాయిలర్

లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
₹135	₹240	₹ 250

నేడు స్విమ్మింగ్ కోచింగ్ క్యాంప్ ప్రారంభం

శ్రీకాకుళం న్యూకాలనీ: బేబీ స్విమ్మింగ్ పూల్‌లో స్విమ్మింగ్ వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు బుధవారం నుంచి ప్రారంభంకానున్నట్టు స్విమ్మింగ్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కేఎస్ఎస్‌వీ ప్రసాద్ మంగళవారం తెలిపారు. సాయంత్రం 5 గంటలకు జరిగే ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఉన్నతాధికారులు హాజరుకానున్నట్టు చెప్పారు. చిన్నారులకు ప్రతి రోజూ ఉదయం 9 నుంచి 3 గంటలపాటు శిక్షణ అందిస్తామన్నారు. ఈ నెల పది నుంచి జూన్ 14 వరకు 34 రోజులపాటు ఈ శిక్షణ ఉంటుందన్నారు.

ఐఏఎల్ సభ్యునికి సన్మానం

శ్రీకాకుళం పాతబస్టాండ్: ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్(ఐఏఎల్) రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా ఏకగ్రీవంగా నియమితులైన కూన అన్నంనాయుడును మంగళవారం శ్రీకాకుళం న్యాయవాదుల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ని సూర్యారావు, బీసీ అడ్వకేట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆగూరి ఉమామహేశ్వరరావు, చౌదరి లక్ష్మణరావులు ఘనంగా సత్కరించారు. మరిన్ని పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

సంఘాల గుర్తింపును పునరుద్ధరించాలి



నిరసన వ్యక్తం చేస్తున్న తపాలాశాఖ ఉద్యోగులు

శ్రీకాకుళం అర్బన్: తపాలా శాఖలో గుర్తింపు పొందిన ఎన్ఎఫ్‌పీఈ, ఏఐపీఈయూ గ్రూప్-సి సంఘాల గుర్తింపును కేంద్ర ప్రభుత్వం రద్దు చేయడం తగదని నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ పోస్టల్ ఎంప్లాయిస్ జిల్లా కన్వీనర్ గణపతి అన్నారు. దేశవ్యాప్త పిలుపు మేరకు మంగళవారం శ్రీకాకుళంలోని ప్రధాన తపాలా కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన రెండు సంఘాల గుర్తింపును వెంటనే పునరుద్ధరించాలన్నారు. కేంద్ర ప్రభుత్వ చర్యలను ఖండిస్తూ జిల్లా కేంద్రంలో ఉన్న బీఎస్ఎన్ఎల్, ఎల్ఐసీ, బ్యాంక్స్, యూటీఎఫ్, సీఐటీయూ, పెన్షనర్ల సంఘాల ఉద్యోగులు పోస్టల్ ఉద్యోగులకు మద్దతు తెలిపారని పేర్కొన్నారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి తేజేశ్వరరావు మాట్లాడుతూ కార్మిక సంఘాలపై కక్ష పూరితంగా కేంద్ర ప్రభుత్వం దాడులు చేస్తోందని విమర్శించారు. వివిధ సంఘాల నాయకులు గోవర్ధనరావు, పి.వెంకటరావు, శ్రీరామ్మూర్తి, మధు, గిరిబాబు, వి.జి.కె.మూర్తి, శ్రీనివాసరావు, తేజేశ్వరరావు, ఎస్.కిషోర్, పార్వతీశం, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సిరిమానోత్సవం



సిరిమానుతో తిరువీధి నిర్వహిస్తున్న దృశ్యం



పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

జలుమూరు: మండల కేంద్రం జలుమూరులో మూడు రోజులుగా జరుగుతున్న ఆదిలక్ష్మీ అమ్మవారి సంబరాల్లో భాగంగా మంగళవారం సిరిమాను ఉత్సవం అంబరాన్ని తాకింది. తొలుత అమ్మవారి చెట్టు(రావి) వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి మంగళవాయిద్యాల నడుమ సిరిమానుకు పసుపు, కుంకమ పూజలు చేసి ముత్రాటలతో అభిషేకించారు. ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ తొలి కొబ్బరికాయ కొట్టి సిరిమానుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వంశపారంపర్య ధర్మకర్తలు అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఉజ్జిడి, శిరిమానును తిరువీధి నిర్వహిస్తుండగా భక్తులు దర్శించుకున్నారు.